క్లుప్తంగా

ఎన్‌పీడీసీఎల్ డిస్కం అడిషనల్ సెక్రటరీగా హరిఫుద్దీన్



కురవి: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్(1104) యూనియన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) డిస్కం అడిషనల్ సెక్రటరీగా ఎండీ హరిఫుద్దీన్ సోమవారం నియామకం అయ్యారు. హరిఫుద్దీన్ మహబూబాబాద్ సర్కిల్ ఈఆర్‌ఓగా కురవిలో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఎన్నికల్లో 16 జిల్లాలకు సంబంధించిన యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కౌన్సిల్ సభ్యులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

డోర్నకల్: సీరోలు మండలం మన్నెగూడెం రైతువేదిక భవనంలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడురోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. డోర్నకల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ్ బీ, పఢాయి బీ కార్యక్రమం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి శిరీష ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల్లో భావోద్వేగాలు, మానసిక పరిస్థితి, సృజనాత్మకత, పోషణపరమైన ఎదుగదలపై దృష్టి సారిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని శిరీష కోరారు. కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మి, సూపర్‌వైజర్లు రేఖబాయి, శారద పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారమే యూరియా పంపిణీ

డోర్నకల్: రైతుల అవసరాలనుగుణంగా ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేస్తున్నామని మండల ప్రత్యేక అధికారి నర్సింహమూర్తి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. 15 రోజుల్లో యూరియా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఇమ్మానియల్, వ్యవసాయ అధికారి మురళీమోహన్, సీఐ చంద్రమౌళి, ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, ఏఈఓలు అవినాష్ పాల్గొన్నారు.

హిందీ దివస్ వేడుకలు



మహబూబాబాద్ అర్బన్: దేశ ప్రజలను ఏకతాటి మీదికి తెచ్చే భాషా హిందీ అని డీఈఓ పి.దక్షిణామూర్తి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో సోమవారం హిందీ దివస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, స్వరూపారాణి, జీసీడీఓ విజయకుమారి, సైన్స్ అధికారి అప్పారావు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: కేంద్రం తీసుకువచ్చిన నల్లచట్టాలు రద్దు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని చేసిన పోరాటంలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సాదుల శ్రీనివాస్, బి.విజయసారథి, మండల వెంకన్న, గౌని ఐలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఆకుల రాజు, హలావత్ లింగ్యా, జగ్గన్న, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమించాలి

చిన్నగూడూరు: కార్మిక చట్టాలు అమలయ్యేంత వరకు కార్మికులందరు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మోహన్, శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సంగం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి 60ఏళ్లు దాటిన కార్మికులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరప్పయ్య, కుమార్, రాజు, ప్రశాంత్, యాకన్న పాల్గొన్నారు.

యూరియా పంపిణీ చేయాలి

మహబూబాబాద్: ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రకారం కేసముద్రం మండలం నారాయణపురం రైతులకు యూరియా పంపిణీ చేయాలని మాజీ ఎంపీటీసీ రవి డిమాండ్ చేశారు. నారాయణపురం రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, మంగీలాల్, భీమా, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పరిధికి మార్చాలి

కేసముద్రం: కేసముద్రం మండలానికి చెందిన పలు గ్రామాలు, నెల్లికుదురు, ఇనుగుర్తి పీహెచ్‌సీల పరిధిలో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ గ్రామాలను కేసముద్రం పీహెచ్‌సీ పరిధిలోకి మార్చాలని సోమవారం జిల్లా కేంద్రంలో డీఎంహెచ్‌ఓకు వినతిపత్రాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి తెలిపారు.

మిర్చి సాగు తగ్గుతోంది..

- జిల్లాల్లో 100కు పైగా మిర్చి నర్సరీలు
- ప్రస్తుతానికి సాగైంది 10వేల ఎకరాలు..
- ఓ పక్క తెగుళ్లు, మరో పక్క పడిపోయిన ధరలు
- సాగుపై ఆసక్తి చూపని రైతులు



పాంబండతండాలో నర్సరీలో ఏపుగా పెరిగిన మిర్చి నారు

మరిపెడ రూరల్: మిర్చి సాగుపై రైతుల ఆశలు రోజురోజుకు సన్నగిల్లుతున్నాయి. ఎక్కడలేని విధంగా తెగుళ్ల ఆశించడం, ధరలు క్షీణించడంతోపాటు ఉత్పత్తి ఖర్చులు పెరగడం దిగుబడి తగ్గడం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది మిర్చి సాగుపై రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గత ఏడాది జిల్లాలో 48,067 ఎకరాల్లో మిర్చి సాగు చేపట్టారు. ఈఏడాది 45వేల ఎకరాల్లో మిర్చిసాగు చేసే అవకాశం ఉందని జిల్లా హార్టికల్చర్ అధికారులు అంచనాలు చెబుతున్నప్పటికి సాగు తగ్గే అవకాశం ఉంది.ముఖ్యంగా మార్కెట్‌లలో మిర్చి ధరలు గణనీయంగా తగ్గడంతో రైతాంగం ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు.

జిల్లాలో 100కు పైగా నర్సరీలు

జిల్లా వ్యాప్తంగా 100కు పైగా నర్సరీల్లో వివిధ రకాల మిర్చి మొక్కల పెంపకం చేపట్టారు. జూలై నెలలో నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని మొదలు పెట్టారు. ఇట్టి నర్సరీల్లోని పెంచిన మొక్కలను 45రోజుల లోపు మిర్చి తోటలు సాగు చేపట్టాల్సి ఉంది. ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 10వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేయడం సోచనీయం. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 45వేల ఎకరాల్లో మిర్చి సాగుకు అధికారుల అంచనాలు ఉన్నప్పటికి అది క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. పోయిన ఏడాది మార్కెట్‌లో క్వింటా మిర్చి ధర రూ.18 నుంచి రూ.20వేలకు పైకి పలికిన ధర ఈ ఏడాది రూ.10వేలు కూడా పలకగపోవడంతో కనీసం పెట్టిన పెట్టుబడి చేతికి రాలేదు. మిర్చి పంట సాగుకు నల్ల తామర సోకి (బొబ్బర)తో లక్షల రూపాయల్లో రైతులు నష్టపోతున్నారు. నల్లతామర ఆశించి పంటలో పూత రాదు, పిందె కాయదన్నట్లు మిర్చి సాగు పరిస్థితి నెలకుంది.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి



మిర్చి పంటలు సాగు చేసి లభాలు రాకా వేసారిపోయిన రైతాంగం ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తున్నారు. మిర్చి పంట సాగుతో రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో రైతులు ఆయిల్‌పాం, మొక్కజొన్న పంటపై మక్కువ చూపుతున్నారు.

- జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన శాఖ అధికారి

ఎకరం మాత్రమే సాగు చేశా,,



సుమారు 100 రైతులు ఇచ్చిన మిర్చి సీడ్స్‌తో నర్సరీలో మొక్కల పెంపకం చేపట్టాను. గత ఏడాది 4, 5 ఎకరాల్లో సాగు చేసే రైతులు ఈసారి కేవలం అర ఎకరం, ఒక ఎరకరం మాత్రమే సాగు చేస్తున్నారు. సొంతగా మిర్చి విత్తనాలు పోసిన నర్సరీల్లో మిర్చి నారు అమ్ముడు పోవడం లేదు.

- భూక్య రవి, మిర్చి నర్సరీ నిర్వాహకుడు, పాంబండతండా

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



తొర్రూరు: బంద్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని జిల్లా ప్రైవేట్ కళాశాల యాజమన్యాల సంఘం జిల్లా కన్వీనర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఎదుట ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమన్యాలు నల్లబ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కృష్ణప్రసాద్, శంకర్, ప్రసాద్, రమేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

తొర్రూరు: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని సమత విద్యాసంస్థ కరస్పాండెంట్ కోట రఘునాథ్‌రెడ్డి కోరారు. బకాయిలు చెల్లించాలని కోరుతూ కళాశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: పెండింగ్ రీయింబర్స్ మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆర్‌జేఆర్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోతు లక్‌పతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలోని ఆర్‌జేఆర్‌ఎం డిగ్రీ కళాశాలను బంద్ చేశారు.

సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

మరిపెడ రూరల్: వీర తెలంగాణ సాయుధ పోరాటానికి అసలైన వారుసులు కమ్యూనిస్టులేనని సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రాలలో బైక్ ర్యాలీని మధుసూదన్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాజన్న, వీరేంకులు, బావనరుషి, పఠాన్ మస్తాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి

మహబూబాబాద్: గూడూరు మండలం రాజన్‌పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనంబర్ 127, 30నుంచి 44లలో సాగులో సుమారు 400 ఎకరాలు ఉండగా వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని బాధిత రైతులు శ్రీనివాస్, బాలు, మోహన్, రాజు, కన్నా డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి కార్యాలయంలో వినతి అందజేశారు.

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు

- ఎమ్మెల్యే మురళీనాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు: పంటల సాగుకు అవసరమైనంత యూరియా అందించకుండా కేంద్రం తెలంగాణ రైతాంగంపై సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని దుబ్బగూడెం శివారు జోషితండాలో ఆదివారం యూరియా బస్తాల టోకెన్‌ల కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బానోతు లాల్యా, ధారావత్ వీరన్న కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. అనంతరం గోవిందాపురంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాధవ పెద్ది రమేష్‌చందర్‌రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలునాయక్, బుడిగె సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని పెద్ద చెరువు (తుమ్మిడి చెరువు) ఆనకట్టకు నిధులు మంజూరు చేయాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను సోమవారం వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 17తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కార్యదర్శివర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలకృష్ణ, యాకన్న, నాయకులు రాములు, వెంకన్న, నరేష్, సోమయ్య, మంగిలాల్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని జవాన్ అప్పగింత



కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఎస్సై

గార్ల: మద్యం మత్తులో మతిస్థిమితం కోల్పోయి గార్ల మండలంలో తిరుగుతున్న సీఆర్‌పీఎఫ్ జవాన్‌ను సోమవారం ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. మహారాష్ట్ర రాష్ట్రంలోని అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన హబ్సే అజయ్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని 165వ బెటాలియన్‌లో సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం జవాన్ తండ్రి చనిపోవడంతో జవాన్ వచ్చే సరికి తండ్రి అంత్యక్రియలు ముగిసాయి. దీంతో నాటి నుంచి తండ్రి అంత్యక్రియలను చూసుకోలేక పోయాయని జవాన్ మద్యానికి బానిసై, మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఆదివారం రాత్రి గార్ల సమీపంలోని దర్గా వద్ద తిరుగుతుండగా పెట్రోలింగ్ చేస్తున్న ఎస్సైకి కనిపించాడు. ఎస్సై జవాన్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా, అన్ని విషయాలు తెలిపాడు. కుటుంబ సభ్యులకు జవాన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సైకి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

నర్సింహులపేట: మండలంలోని నర్సింహులపేట శివారు పిచ్చిరాంతండాకు చెందిన భూక్య సంగీత (30) కుటుంబ కలహాలతో పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా తిర్మాలయపాలెం మండలంలోని ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ సంగీతకు భూక్య రాముతో 2014 లో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. ఈ క్రమంలో భర్త రాము, కుటుంబ సభ్యుల నిత్య కలహాలు భరించలేక అవమానంతో సెప్టెంబర్ 8వ తేదీన పురుగుల మందు తాగింది. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి గణపతి ఫిర్యాదు మేరకు సోమవారం సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి



తొర్రూరు: తహసీల్దార్‌కు వినతిపత్రం వీహెచ్‌పీఎస్ నాయకులు



కేసముద్రం: తహసీల్దార్ కార్యాలయంలో..



మరిపెడ రూరల్‌లో..



కురవిలో..

ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు పింఛన్‌లు పెంచాలని సోమవారం వీహెచ్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలను అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్

దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర గొప్పది



మహబూబాబాద్ అర్బన్: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

మహబూబాబాద్ అర్బన్: దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర చాలా గొప్పదని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బలరాంనాయక్ అన్నారు. ప్రపంచ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అధ్యాపక బృందం, విద్యార్థులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉషోదయ వాకర్స్ ఆధ్వర్యంలో మున్సిపాల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉపేందర్‌ను, విద్యుత్ శాఖ డీఈ విజయ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షుడు మల్లయ్య, కోశాధికారి సదానందం, బాధ్యులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపేంద్రం గోవర్ధన్, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఇంజనీరింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీఈ సీహెచ్ ఉపేందర్‌తోపాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.రాజేశ్వర్, మేనేజర్ శ్రీధర్, టీపీఓ సాయిరాం, ఏఈ కుమార్, పర్యావరణ అధికారి క్రాంతి పాల్గొన్నారు.

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి శ్రీ వివేకవర్ధినీ హైస్కూల్‌లో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా జగన్

తొర్రూరు రూరల్: పాన్ ఇండియా ఐకానిక్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల జగన్ అవార్డు సోమవారం అందుకున్నారు.

కలుపు మందు పిచికారీ.. నష్టపోయిన రైతు

మహబూబాబాద్ రూరల్: కలుపు మందు పిచికారీ చేయగా వరి పంటకు నష్టం వాటిల్లిన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనగపురం గ్రామ శివారు బోడతండాకు చెందిన బోడ రామ్ సింగ్ పొలంలో చోటుచేసుకుంది. దీంతో రాంసింగ్ తోపాటు తండాకు చెందిన పలు రైతులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ట్రేడర్స్ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

గార్ల: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఇంటి ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న అంగన్‌వాడీ టీచర్లను సోమవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో టీచర్లు పద్మ, నీలాదేవి, సుజాత, కృష్ణకుమారి, రుక్కమ్మ, అరుణ ఉన్నారు.

జీపీ కార్యదర్శిగా బానోత్ రమేష్

గార్ల: గార్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బానోత్ రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఎంపీడీఓ మంగమ్మ ఉత్తర్వులు జారీచేశారు.

నేడు విద్యుత్ గ్రీవెన్స్ ఫోరం సమావేశం

గార్ల: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు గార్ల సబ్‌స్టేషన్‌లో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే విద్యుత్ గ్రీవెన్స్ ఫోరం సమావేశంను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏడీ శ్రీనివాస్ సోమవారం తెలిపారు.

క్రీడలను తప్పనిసరి చేయాలి

కురవి: క్రీడలను పాఠశాలల్లో తప్పనిసరి చేయాలని కురవి, సీరోలు మండలాల ఎంఈఓలు వి.బాలాజీనాయక్, ఇస్లావత్ లచ్చిరాంనాయక్‌లు అన్నారు. సోమవారం మండలంలోని బలపాల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఎస్‌జీఎఫ్ఐ అండర్-14, 17 విభాగాల్లో క్రీడా ఎంపిక పోటీలు జరిగాయి. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, కాశీనాథ్, కమల్‌కిశోర్, సునీల్, వీరభద్రం, జ్యోతి, భారతి, వసంత పాల్గొన్నారు.

క్రీడలతో దేహదారుఢ్యం పెంపు

గార్ల: క్రీడలతో యువతీ, యువకుల్లో దేహదారుఢ్యం పెంపొందుతుందని తహసీల్దార్ శారద సూచించారు. సోమవారం గార్లలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి క్రీడలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంగమ్మ, ఎంఈఓ వీరభద్రం, ఎస్సై ఎస్‌కె రియాజ్ పాషా, హెచ్‌ఎంలు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, శివ పాల్గొన్నారు.

పరిశుభ్రతే శ్రీరామ రక్ష

దంతాలపల్లి: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతే శ్రీరామ రక్ష అని మండల వైద్యాధికారి కవిత అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామ్‌సింగ్, వార్డెన్ నాగరాజు, సంజీవరావు, ఏఎన్‌ఎం కళావతి, ఆశ సైదమ్మ పాల్గొన్నారు.

అభినందనీయం

మరిపెడ రూరల్: పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని హెచ్‌ఎం అనంతరావు అన్నారు. సోమవారం మరిపెడ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ తెలుగు సేవా సమితి ఆఫ్ నెబ్రాస్క ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఎడెల్లి పరశురాములు, ఉపాధ్యాయులు రాంమోహన్, స్వప్న పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

మరిపెడ రూరల్: మరిపెడ మండలం రాంపురం ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గుర్రం వెంకన్న 320ఎఫ్ జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, మొదటి ఉప గవర్నర్ నరహరి, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, ఉపేందర్‌రెడ్డి, చింతల సురేష్ పాల్గొన్నారు.

యూరియాపై మాజీ మంత్రి అబద్ధాల ప్రచారం

కురవి: యూరియా పంపిణీ విషయంలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అబద్ధాలను ప్రచారం చేయడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటివీరభద్రంగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆలయ చైర్మన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ఆదివారం క్యూలైన్‌లో నిలబడి అధికారులపై ఒత్తిడి చేసి 10బస్తాలు తీసుకుని ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో చైర్మన్‌లు ఇస్లావత్ సుధాకర్, గార్లపాటి వెంకటరెడ్డి, అంబటి వెంకటనారాయణ, గొల్లపల్లి రజనీకాంత్ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు

కురవి: రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి అన్నారు. రైతువేదికలో సోమవారం వివిధ శాఖల అధికారులతో కలసి యూరియా పంపిణీపై రైతుల జాబితాను ప్రత్యేకంగా తయారు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ, ఎంపీడీఓ వీరబాబు, ఏఓ నరసింహారావు, ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనంతారం, బోడగుట్టతండ, ఏటిగడ్డతండా ప్రాంతాల్లో ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ హైదరాబాద్ టీంలు సోమవారం సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 800లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 22లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని, నలుగురిపై కేసులు నమోదు చేసి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వరరావు, నాగయ్య, నీరజ, ఎస్‌టీఎఫ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కీరీటీ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి



మాట్లాడుతున్న రాంమూర్తినాయక్

మరిపెడ రూరల్: ఓ గిరిజనుని భూమిని అన్యాయంగా ఆక్రమించుకుని పట్టా చేసుకున్న మాదారం గ్రామానికి చెందిన నూలన రేణుక, ఆమె అనుచరులపై చర్య తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ నంగారభేరి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడ మండలం కేంద్రంలోని ఎల్‌హెచ్‌పీఎస్ నంగారభేరి సంఘం సమావేశం సుధాకర్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంమూర్తి నాయక్ మాట్లాడారు. విచారణ చేపట్టి రాములుకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో సుధాకర్‌నాయక్, మమత, నరేష్, వీరన్న, శివ, ధర్మానాయక్, రమేష్ పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ



మరిపెడ రూరల్: రైతువేదిక వద్ద క్యూలో రైతులు



కురవి: నేరడలో..

మరిపెడ రూరల్: రైతులకు యూరియా పంపిణీలో అవే బాధలు.. అవే తిప్పలు తప్పడం లేదు. మండలంలోని నీలికుర్తి రైతు వేదిక సెక్టార్ పరిధిలోని నీలికుర్తి, బావోజిగూడెం, వెంకంపాడు గ్రామాలకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టారు.

కురవి: మండలంలోని నేరడ, సీరోలు మండలం కాంపల్లి గ్రామాల్లో సోమవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. కురవి, సీరోలు ఎస్సైలు గంద్రాతి సతీష్, సంతోష్‌లు బందోబస్తును ఏర్పాటు చేశారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేశారు. ఎస్సై పిల్లల రాజు, ఏఓ వాహిని, ఏఈఓ దీక్షిత్ పాల్గొన్నారు.